ఎక్కువ శబ్దోత్పత్తికి

కంప్రోమీటర్లు:
200 ఉక్కుమూడుల టిన్ను రు. 1-4-0
100 కంచు పికప్ టిన్ను రు. 1-0-0
100 గోల్డెన్ పికప్ టిన్ను రు. 2-0-0
కనుగొనుండ చూడండి.

ఇండియాలో సోల్ ఏజంట్లు:
స్కాట్ అండ్ పిక్స్టాక్ లిమిటెడ్,
11. బ్రిటిష్ ఇండియా స్ట్రీట్, కలకత్తా.

అమ్మకము

సరికొత్త ఆయిల్ ఇంజనులు,
కోల్డ్‌స్టార్టింగు, 5 హెచ్‌పి. 10 హెచ్‌పి. 30 హెచ్‌పి. 40 హెచ్‌పి. బ్రిటిష్‌తయారు, రెడిసాలనుండి దొరకును.
R M H Corporation, No. 6 West Bouleward Road, P. B No. 303, Teppakulam Post, Trichinopoly.

శరీరమును!

అమిత శక్తివంతముగా జేయుటకు, రక్తమును వృద్ధిపరచుటకు 63 ఏండ్లుగా ప్రపంచఖ్యాతి గాంచిన మా

ఆతంక నిగ్రహమాత్రలు

సేవించండి. 32 మాత్రల డబ్బీ రు. 1-4-0 కోసంచో క్యాటలాగు ఉచితము.
ఆతంక నిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, :: మదరాసు.

ఆయుర్వేద యిలజకన్లు

అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెసువారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
అపోలో ఫార్మస్యూటికల్ వర్క్స్, లిమిటెడ్.,
ప్రతాప్‌గంజి, బరోడా.

సోడా ఫౌంటెన్ & సిలండర్లు, అన్ని సైజులు, కార్బన్ & గ్యాస్ కార్కు సీసాలు, ఎసెన్సులు, కాక్‌టైల్, కిలన్స్, క్రౌన్ కార్కులు వగైరా దొరకును.
Mukherjee & Sons,
3, Fezra Street, Calcutta 1.
క్యాటలాగులు, ధరల పట్టీలు పంపబడును.

సారూప్యౌషధశాస్త్రము

హోమియోపతి వైద్యమునుగూర్చి తెలుపు గ్రంథరాజము. ప్రతియింట నుండదగిన పుస్తకము. హోమియోపతి చికిత్స విపులముగ తెలుపబడినది. జెమ్మి వైజన మూడువందల పుటలు గలిగి మేలైన కాలికో బైండు పుస్తకము. వెల రూ 6-0-0.
కుసుమా ఔషధాలయము,
లాస్టియాన్ రోడ్డు, కర్నూలు.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచెమై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5-0-0.
గమనింపు:—ఇది మెదడుకు. కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.
Kesh Ranjan Aushadhalaya,
M. 63, P. O. Raniganj (Burdwan)

మూర్ఛ అపస్మారము

ఈ మూలికను నానికారంధ్రములలో పెడితే వచ్చిన నల్లటి పుడుగు బైటపడి రోగము నిర్మూలించును.
SHIREE MAHATMA TIYAGI BABA,
Ansuiya Ashram, Chitrakot, (Banda) U.P.

జాలసుగంధితైలము

సర్వమేహములు, మేహపిడలు, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, కష్ఠి, మలబద్ధము, కిళ్లబొప్పులు మొదలగు వ్యాధులను బండీయందలి అద్భుతమైనది. 2 డబ్బీలుచాలును. 20తులము డబ్బి రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకం
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి. నెల్లూరుజిల్లా.
బ్రాంచి: 7, సీనుమొ ఎదిరి. మదరాసు

దీపావళి రాజకీయాలు

[శ్రీ కొడవటిగంటి కుటుంబరావు]

1

"కాలిస్తే ఈ యేడే కాల్చాలిరా టపాకాయలూ," అన్నాడు సత్యం.

"అవున్రా!...ఎందుకూ?" అన్నాడు శివం, తెలుసుకుని ఉండటం మంచిదని.

"ఎందుకేమిటి? టపాకాయలు కాల్చటం పిల్లల జన్మహక్కు," అన్నాడు సుందరం. ముగ్గురిలోకీ సుందరమే రాజకీయవేత్తా, విప్లవ నాయకుడూనూ.

"హైదరాబాదులో నవకాసురిడి ప్రభుత్వం అయిపోలేదుట్రా? అందుకూ," అన్నాడు సత్యం.

"హైదరాబాదులో రాక్షసప్రభుత్వం అయిపోతే మనకేం వొరిగిందోయ్?" అన్నాడు విప్లవనాయకుడు, సుందరం.

టపాకాయలు జారిపోతున్నట్టే అనిపించింది శివానికి.

"అట్లా ఆకటానికి వీల్లేదు. ఎప్పుడో చచ్చిపోయిన నరకాసురుడికోసం కాల్చుకోగా లేంది, రజాకార్లకోసం కాసిని సిమటపాకాయలూ, తాటాటపాకాయలూ, మతాబాలూ, పూబొత్తులూ, కడ్డీలూ, జిల్లీలూ, ధరణాలూ, నిప్పుల్లలూ, పాంపందూ, ఎలక్ట్రిక్‌తీగే, చిచ్చుబుడ్లూ, విష్ణుచక్రాలూ అవీ—కొద్దిగా—కాల్చుకోరాదేం?" అన్నాడు శివం. అన్నీ వస్తాయని ఆశ ఎట్లాగూ లేదు, అనుకోటానికేం?

"మనకేం వొరిగిందేమిట్రా? ఆ దొంగ వెధవలు మూలంగానేగా మామయ్యా, అత్తయ్యా పారిపోయివచ్చిందీ? మామయ్య వొంటిమీద కోటుకూడా లేదు జ్ఞాపకం ఉందా? అత్తయ్యకి జెరం! అక్కడ ఇల్లూ, వాకిలీ, గడ్డలూ, కర్చీఫూ, ఏమయాయో తెలీదు! మామయ్య కయితే మన కయినట్టు కాదూ?" అన్నాడు సత్యం.

"మన కయినట్టుకాదూ?" అనినంత పాడాడు శివం.

"అవునసుకో!" అన్నాడు రాజకీయవేత్త, సుందరం.

ఇక్కడికి మీటింగు ఒక మెట్టెక్కింది. పిల్లకాయలు ఈ దీపావళికి టపాకాయలు విరివిగా కాల్చవలసిన ఆవశ్యకతనుగురించి, శివం. "నేలలో పాతిపెడితే మన కొబ్బరి చెట్టెక్కి తేచ్చినై పూలు!"

"ఛీ, అవి చిచ్చుబుడ్లు!" అన్నాడు సత్యం.

నాన్న మీద అవిశ్వాసతీర్మానం పెడతోవపడుతోందని శివం గ్రహించి, "నాన్న ఈ యేడు టపాకాయలుకొనిపెట్టనంటే?" అన్నాడు.

"నాన్న ఎట్లాగో కొనిపెట్టడు," అన్నాడు సుందరం, వస్తు తత్వం ఎరిగిన వాడు కనక.

"కొనిపెట్టకపోతే ఊరుకోవద్దు," అన్నాడు శివం, మితవాద ధోరణిలో.

"ఊరుకోక ఏం చేద్దాం?" అన్నాడు విప్లవ నాయకుడు సుందరం.

"ఏం చేద్దామా? రేపు తలంటి పోసుకోవద్దు. కొత్తబట్టలు వేసుకోవద్దు. అమ్మ చేసే అప్పచ్చులు తినొద్దు," అన్నాడు సత్యం సత్యాగ్రహాశంఖం పూరించి.

"ఒకవేళ అమ్మ బొబ్బట్లు చేస్తే అవీ తినొద్దా?" అన్నాడు శివం, ముందుగా తెలుసుకుని ఉండటం మంచిదని.

సత్యం ఒక్కక్షణం ఆలోచించాడు. అతనిముఖం రాయిలాముడుచుకుపోయిది. సత్యాగ్రహి దుష్టశక్తులతో రాజీపడరాదు!

"బొబ్బట్లు చేసినా సరే మనం తినం!" అన్నాడు సత్యం.

నాన్నమీద అవిశ్వాస తీర్మానమూ, శాసనధిక్కార తీర్మానమూ ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. కాని సుందరం మళ్లీ సందేహం లేవదీశాడు.

"మనం తలంటుకొని, కొత్తబట్ట వేసుకొని, బొబ్బట్లు తినకపోతే నాన్నకేం?" అన్నాడు సుందరం విప్లవదృష్టితో.

దగ్గరికి వస్తూవస్తూ ఉన్న టపాకాయలు కాస్తా మళ్లీ అంతర్ధానమైపోయినట్టయింది శివానికి. నాడు దీనం మొహం పెట్టి," అన్నిటికీ ఏ జేడో అడ్డు చెబుతాడేంరా?" అన్నాడు.

"నిజమేరా, ఒకవేళ నాన్న ఇస్తానన్నా వీడు టపాకాయలు వద్దంటాడు కూడా నూ! గొప్ప, ముష్టి గొప్ప!" అన్నాడు సత్యం.

పరిస్థితులకు తలవంచి సుందరం తన అనుమానాన్ని ఉపసంహరించుకున్నాడు.

2

"ఏమండీ, పాపం, వాళ్ళ కేమున్నా తినుకురారూ? లేక గోలపెట్టేస్తున్నారు," అన్నది అమ్మ.

"గోల పెట్టరూ? దనపప్పూడాగొట్టేవాళ్లు లేకా?" అన్నాడు నాన్న' ఆయన వన్నీ ఫాసిస్టు పన్నులే.

"అదేమిటండీ? ఇరుగు పొరుగు పిల్లలంతా అవీ ఇవీ కొనుక్కుంటుంటే వాళ్లకి మటుకు కొన్పించలేనుండదూ?"

"ఒవాళ్లతో మనకు వంతేమిటి? నిన్న ఇందుకే పత్రిక నడవ్వే అంటాను. ప్రభుత్వాలుకూడా ఆచాలా పడ్డాయిగదా! మనం దుబారాఖర్చుచేస్తూ కూర్చుంటే ఎట్లా?"

"ఏడాది కోసారివచ్చే పండక్కి దుబారా ఖర్చేమిటండీ, మీ దంతా చోద్యం?"

"అట్లాగా? గుండునూది దగ్గిస్తుంచీ ఆదాచేసేది చెయ్యవలిసిందే. మన ప్రభుత్వం తీసుకో"

"నాకక్కర్లేదు ప్రభుత్వం. మీరే తీసుకోండి!"

"మన ప్రభుత్వానికి—అదే మిటీ?—ఎన్నో కోటు ఖర్చుందనుకో. అయినా కూడా వాళ్లు ఆదాచేస్తున్నారు"

"ఎంత ఆదా చేస్తున్నారు?"

"సరిగా జ్ఞాపకంలేదు. లక్షలకు లక్షలాదా చేస్తున్నారనుకో!"

"లక్షలు కనక ఆదాచేస్తున్నారు. పోనివ్వండి. పిల్లలు గోలపెడుతుంటే రెండు రూపాయలకి టపాకాయలుపట్టుకు రావటానికి సంపాదకీయమల్లే మాట్లాడితే మేమిటీ?"

"నేర్చావులే! ఇంటికి పత్రిక రావటం పొరపాటయింది!"

"పోనీ పత్రిక మానేద్దురు గాప్లెండి—"

"బాగా చెప్పావు!"

"పోనీ మానకండి. మాఖర్చు తగ్గించమంటే మీకు నచ్చిందా? వాళ్ల ఖర్చు తగ్గిస్తే వాళ్ల నెట్లా ఉంటుందీ?"

"అవసర ఖర్చు, అనవసరఖర్చూ లేదుటే?"

"వాళ్ల కిది అవసర ఖర్చే."

"అయితే వాళ్లని పెట్టుకోమను."

3

నాన్న లొంగిరాలేదని పిల్లలకి తెలిసింది. అమ్మ పంచమాంగదళంగానూ విదేశాంగ రాయబారిగానూ కూడా పని చేస్తోంది.

ముగ్గురూ వచ్చి నాన్నని అటకాయించారు.

"మాకు టపాకాయిలెందుకు కొనిపెట్టవు, నాన్నా?" అన్నాడు సత్యం.

"వెధవల్లారా, టపాకాయలూ లేదు గిపాకాయలూ లేదు. ఊరుకోండి."

"ఎందుకు లేవు?" అన్నాడు సుందరం.

"డబ్బు కాలిపోతుంది. గుండెలు కాలిపోతాయి. ఏమన్నా తినేటందుకు అమ్మ చేస్తుందిలే," అన్నాడు నాన్న.

"మాకోసమని చేస్తుందా ఏమిటి? నువ్వు అమ్మా తినటానికి చేసుకుని, చిన్నపిల్లలం కనక మాక్కూడా పెడతారు. అది మాకు చాలదు," అన్నాడు సుందరం.

"మాకు టపాకాయలు కావాలి," అన్నాడు శివం, తను కనీస కోర్కెలను మరింత స్పష్టంగా ప్రకటిస్తూ.

"వచ్చే ఏడు చూదాంలే. ఈయేడు డబ్బులేదు," అన్నాడు నాన్న, మిగులు బడ్జెటుకోసం తాపత్రయపడుతున్న ఆర్థిక మంత్రిలాగా.

"టపాకాయలు కొనకపోతే మేమూరుకోం!" అని సత్యం అట్టి మేటమ్ ఇచ్చేశాడు.

కార్మికుల సమ్మెవార్త విన్న డిక్టేటరు మాదిరిగా నున్న సత్యంకేసి విచిత్రంగా చూసి, "ఊరుకోకపోతే?" అన్నాడు.

"టపాకాయలుకొంటేకొను లేకపోతే మాకు రేపూ ఎల్లుండీ పండుగేవద్దు. మేం తలంటిపోసుకోం, పిండివంటలు తినం," అన్నాడు సత్యం.

"నువ్వురా?" అన్నాడు నాన్న శివంతో.

"నాకు టపాకాయలు కావాలి," అన్నాడు శివం మితవాదనైఖరిలో.

"నువ్వో?"

"నేను తింటే ఏం తినకపోతే ఏం?" అన్నాడు సుందరం.

"ఒసే, వీళ్లు బొబ్బట్లు తినరుటా చెయ్యకే!" అని కేకేశాడు నాన్న.

శివం సత్యంకేసి దిగులుగా చూశాడు.

"నేను తింటా, నాన్నా. నాకు టపాకాయలపలు అక్కర్లేదు," అన్నాడు విప్లవకారుడు సుందరం.

"ఇంకెవరన్నా ఉన్నారా బొబ్బట్లు కావలిసినవాళ్లు?" అన్నాడు.

"బొబ్బట్లు నాక్కూడాకావాలి," అని గట్టిగా అని," టపాకాయలు కూడా కొనాలి," అని చేర్చాడు శివం అనుమానానికి తావుండకుండా.

"టపాకాయల్లేవని ముందే చెప్పాగా? బొబ్బట్లు నీక్కావాలన్నమాట? అక్కర్లేంది నీకొక్కడికేనుట్రా, సత్యం?"

సత్యం ముఖం ఎర్రబడింది. తన తమ్ముడ్ని ఎదట తనకి తీరని అవమానం జరిగింది. అటువంటివాళ్లను నెకన వేసుకురావటం కన్న తానే మేలనిపించింది సత్యానికి. తనవెనకటేని ప్రజలకు నాయకత్వంవహించి రాజకీయవేత్తలాగా బాధపడ్డాడు సత్యం.

"ఇక పదండి," అన్నాడు నాన్న, సమావేశం ముగించే అధ్యక్షుడల్లే.

4

నలుసగుమనుషులు గట్టిగా మాట్లాడుచున్న గోలకి పిల్లలు ముగ్గురూ నిద్రలేచారు, ఇల్లంతా దీపాలు వెలుగుతున్నాయి. వీంటింటిలో పొయిలు జంయినుని మండుతున్నాయి.

"మామయ్యా అత్తయ్యా వచ్చారు, లేవండ్రా," అని అమ్మ కేక లేస్తోంది.

"అంతా ప్రశాంతంగా ఉంది. ఏమీ అల్లర్లులేవు," అంటున్నాడు మామయ్య.

"ఎంతపెద్ద మీటింగను కున్నావు, వొదినా? రామానందతీర్థగారు ... "అంటోంది అత్తయ్య.

"తెల్లారేలోపుగా తలంట్లయిపోతే బాగుంటుంది. కానివ్వండి, కానివ్వండి," అని అమ్మనాన్ననీ మామయ్యనీ తొందర చేస్తోంది.

"ముందు పిల్లల సంగతి చూడవే!" అన్నాడునాన్న.

ముగ్గురూ లేచి మారుమాట్లాడకుండా ముఖాలు కడుక్కున్నారు. అమ్మ అందరికీ నూనెరాచి తలంట్లుపోసింది.

మామయ్య వచ్చినందుకు వాళ్ళకి సంబరంగానే ఉందికాని ఆయనరావటం వల్ల సత్యాగ్రహోద్యమానికి పెద్ద విఘాతం కలిగినట్టయింది.

తలంట్లు కాగానే అమ్మ ముగ్గురికీ కొత్త లాగులూ, చొక్కాలూ ఇచ్చింది.

శివం చొక్కానూ లాగునూ తెగ గుంజుకుంటూ, "కొత్త బట్టలు కట్టుకుని టపాకాయలు కాల్చాలి. లేకపోతే పాపం!" అన్నాడు.

"టపాకాయలంటే జ్ఞాపకంవచ్చింది," అంటూ మామయ్య ట్రంకుపెట్టె తెరిచి టపాకాయలు పైకి తీయసాగాడు.

శివం కళ్లు గుండ్రగా అయినై. తపస్సు పండి భగవంతుడి దర్శనం అయిన తపస్వి లాగా, "నీమ టపాకాయలు! తాటాకు టపాకాయలు! మతాబాలు! పూబొత్తులు! కడ్డీలు! జిల్లీలు! నిప్పెట్టెలు! చిచ్చుబుడ్లు!..." అని వీకరువు పెట్టసాగాడు.

"అయ్యొయ్యో! అన్నీ తెచ్చావుట్రా? అయిదు రూపాయలు తగలేసి నేనూ తెచ్చా టపాకాయలు, పిల్లలేడుస్తున్నారని!" అన్నాడు నాన్న.

"కాల్చనీ, బావా! అసలు టపాకాయలు కాల్చాలిసింది ఈ దీపావళికే!" అన్నాడు మామయ్య పెట్టె మూసేస్తూ.

గ్రంథ సమీక్ష

భారతసంవిధాన కాప్రూస్. (భారత రాజ్యాంగ విధాన ముసాయిదాకు హిందీ అనువాదము) ప్రకాశకులు; భారత ప్రభుత్వ ప్రచురణశాఖవారు, ఢిల్లీ వెల 0-12-0.

భారతరాజ్యాంగ విధానమును హిందీ భాషలోనికి అనువదించుటకు భారతరాజ్యాంగ పరిషదధ్యక్షులు హిందీ పండితులతోకూడిన ఒక సంఘము నేర్పరిచి యుండిరి. ఈ భాషాంతరీకరణము కేవలము ప్రజలకు సుగ్రాహ్యమగునది మాత్రమేగాక, మూలమునకు నకలుగా నుండవలెనని మూలమెంత ప్రామాణికమైనదో అంత ప్రామాణికమైనదిగా నుండవలెనని ఈ సంఘమువారిని రాజ్యాంగ పరిషదధ్యక్షులు కోరియుండిరి. ఇంతేగాక భారతదేశము నందలి వివిధభాషలలో వాడుకయందున్న పదములనే వాడవలెననియూ ఆయన సంఘమువారిని కోరియుండిరి.

ఇట్టి శాస్త్రగ్రంథములను అనువదించుటలో ఆంగ్లపదములకు సరియైన దేశీయ పదములను నిర్ణయించుకొనుట అతి ముఖ్యమగుటచే ఈ సంఘమువారు చాలా శ్రమచేసి మొదట పారిభాషికపదములను నిర్ణయించుకొనిరి. ఈ పదముల దీర్ఘపట్టిక గ్రంథమునకు అనుబంధముగా నొసంగబడినది. దేశమంతటి ఉపయోగములోనున్న పదములు విస్తారముగా సంస్కృత జన్యములగుటచే వీరు సంస్కృత జన్యములగు పదములనే వాడిరి. అరబిక్ పర్షియన్ జన్యములగు ఉర్దూపదముల నుజ్జగించిరి.

అనువాదకులు పయోగించినపదములు మనకు క్రొత్తగా నగుపడును. కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీ అను పదమునకు భారతీయ సంవిధానసభ యనియు, డ్రాఫ్టుకాన్‌స్టిట్యూషన్ అను పదమునకు సంవిధాన్ కాప్రూప్ అనియు వాడియున్నారు. రిపబ్లిక్‌కు గణరాజ్యమనియు, గవర్నరుకు శాసన్ అనియు, గవర్నమెంటుకు శాసన్‌అనియు, గవర్నర్సు ప్రావిన్సస్‌కు శాసన్ కాప్రాంత్ అనియు సిటిజన్‌షిప్‌కు జానపదత్వమనియు, ఫైటర్నిటికి బంధుతాయనియు వాడియున్నారు. రాజ్యాంగ సంబంధమైన ఆంగ్లపదములన్నిటికి వీరు హిందీపదములు సూచించి యున్నారు. ఈపదము లన్నిటిని మనము ఉపయోగించదగునా యనునది వేరువిషయము. ఇట్టిగ్రంథమును మనభాషలోనికి అనువదించినప్పుడు వీరు సూచించిన పదములను పరిశీలించి అవి సరియైనవిగా నున్నయెడల వాడవచ్చును. లేనియెడల మానివానిస్థానే క్రొత్తపదములను సృష్టింపవచ్చును. పైనను వీరు బ్రహ్మాండమైన కార్యమును నిర్వరించియున్నారనుట నిస్సంశయము. హిందీ భాష నూతనస్థితి క్రొక్కుటకు వీరు కృషిచేసిరి. వీరు సూచించిన పదములన్నిటిని మనము వాడియెడల మన (తెలుగు) రాజ్యాంగ రాజకీయ పరిభాషయంతయు సంపూర్ణముగా మారిపోవలసివచ్చును. ఈ పదములను మన పండితులు పరిశీలించి యోగ్యమైనవానిని స్వీకరించి అయోగ్యమైనవానిని పరిహరింపవలను.

* * *

వీరవనకుశలవ, (హిందీ సాహిత్య నాటకము) శ్రీ పండిత పొక్కులూరి రామచంద్రశర్మగారు, ఇన్నిసపేట రాజమండ్రి మూల్యము రూ 2/-

కాశీలో హిందీభాష బాగుగా అభ్యసించి, ఆంధ్రదేశములో హిందీ ప్రచారము గావించుచున్న శ్రీ పొక్కులూరు రామచంద్రశర్మగారు ఈ నాటకమును రచించిరి. కథ నూతనమైనది. దీనిలో ఎండు వేలపమించి అరబ్బీ, పారసీక పదములు కలవు. విద్యార్థులు పఠింపదగిన గ్రంథము. ఆంధ్రులు హిందూస్థానీభాషలో పాండిత్యము సంపాదించి మంచి గ్రంథములు వ్రాయగలుగుట సంతోషదాయకం.

చెన్నరాష్ట్ర సమాచార దీపిక

మద్రాసు రాజధానిలోని అనేక వ్యాపార వ్యవహారములకు ప్రభుత్వశాఖలకు సంబంధించిన భోగట్టాల నన్నింటినీ విశదపరచెడి పెద్ద గ్రంథమిది. ఇటువంటిగ్రంథము వర్తకులకు వ్యాపారస్థులకు కచ్చేరీలకు చాలా ఉపయోగపడును. లోక వ్యవహార జ్ఞాన పిపాసకులవారందరికిని ఇది అనేక సమాచారములను బోధపరచెడి సర్వవిషయ కోశముగా, భోగట్టాల నిధుంటువుగా అక్కరకువచ్చును. ఇది ఇంగ్లీషులో రచింపబడిన గ్రంథము. "ది-మద్రాస్-డైరెక్టరీ-అండ్-హూ-ఈజ్-హూ" (The Madras Directory and who is who) అని యీ గ్రంథము పేరు-ఏ పేటయిట్టి సంపుటిని ప్రచురణకర్తలు ప్రకటించుచున్నారు. ఇది మూడువందల్సర ప్రచురణ-800 పేజీల గ్రంథము. ఈగ్రంథములో 8 ప్రకరణములు కలవు-వివిధ వస్తుమానములు, ద్రవ్యమానములు తంతి తపాల వగైరాల చెట్లగూర్చిన విషయములు, అనేకలెక్కలకు జంత్రీలు, రిజిస్ట్రేషను, ఇంకంటాక్సు చెట్లు మొదటి భాగములో కలవు. చిట్టచివరి 8 వప్రకరణములో ప్రముఖులైన వ్యక్తులగూర్చిన జీవితసంగ్రహ విశేషములు కలవు. ఇదిగాక రాజకీయ వ్యవహారశాఖలకు వ్యాపారపత్రములకు సంబంధించిన సంస్థలకు స్వదేశసంస్థానములకు సంబంధించిన విషయములను తెలియ జేయువే చ్చేరు భాగములు యీ గ్రంథములో కలవు.

ఈ డైరెక్టరీని (సమాచార దీపికను) సంపుటీ కరించినవారు:—శ్రీమతి పద్మా బాల కృష్ణపతి, బి. యే. (ఆనర్సు)—దీనిని ప్రచురించినవారు:—శ్రీ వి. బాలకృష్ణగారు-ఈ గ్రంథముల రు. 10-0-0

ప్రచురులు కలయువారు:—వి. బాలకృష్ణగారు, 117, ఆర్మీనియన్ స్ట్రీట్ జార్జిటవును మద్రాసు అని వ్రాయవలెను.

విద్యుత్ సప్లయి: ప్రభుత్వ పరిపాలన

రాష్ట్రప్రభుత్వములకు కేంద్రప్రభుత్వపు ఉత్తర్వులు

ఢిల్లీ, అక్టోబరు 27: ఇండియా ప్రభుత్వము శాసించిన 1948 సం॥ విద్యుత్తు సప్లయి చట్టములోని నిబంధనలకు అనుగుణముగా జరుపవలసిన వ్యవహారచర్యలను రాష్ట్రీయప్రభుత్వములు అనులంజరుపవలెనని కోరుచు ఇండియా ప్రభుత్వపు గనుల శాఖ విద్యుత్తు శాఖ మంత్రి రాష్ట్రీయ ప్రభుత్వములకు ఉత్తరాలు పంపెను. కేంద్రప్రభుత్వము విద్యుత్తు పరిపాలనాధికారవర్గము నొకదానిని ఏర్పాటుచేయుటకు త్వరలోనే ఏర్పాట్లు చేయుచున్నది. రాష్ట్రీయ ప్రభుత్వములుకూడా విరువ్చాఖాబోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది.

ఏ ప్రాంతములోనైనను విద్యుచ్ఛక్తి సప్లయిచేయుట కొక కంపెనీ అనుమతి పొందిఉన్న యెడల అట్టి కంపెనీ ఏ రీతి ప్రకారముగా విద్యుచ్ఛక్తి సప్లయిచేయుటన్నదో రాష్ట్రీయ ప్రభుత్వములు చూడవలెను. రాష్ట్రీయ ప్రభుత్వ మేదయినను విద్యుత్తు పరిపాలన బోర్డును యేర్పాటు చేయనియెడల రేట్లనిర్ణయ కమిటీనైనను ఒకదానిని నియమించవలెను. ఏ రీతి ప్రకారము విద్యుచ్ఛక్తిని సప్లయిచేయవలెనో ఆ రేట్లు మిటీ నిర్ణయించవలెను. విద్యుచ్ఛక్తిని సప్లయి చేసెడి ఏ ప్రయివేటు కంపెనీయైనను హెచ్చురేట్లకు సప్లయిచేసి మితిమీరిన లాభములను గడింపరాదు. అందుకొరకే ఇండియా ప్రభుత్వము 1948 సం॥ విద్యుచ్ఛక్తి సప్లయి చట్టమును శాసించెను. ప్రయివేటు కంపెనీల తాలూకు యంత్రప్రతిష్ఠాపనలన్నియు చాలాప్రాతవి. అవి ఇప్పుడు ఎక్కువ ఉపయోగపడనివి కావచ్చును. అట్టి ప్రయివేటుకంపెనీల యంత్రప్రతిష్ఠాపనలకు వెలయిచ్చి రాష్ట్రీయ ప్రభుత్వము స్వీకరించి తీసికొనుట ప్రశస్తమైన పనికాదు. 1948 సం॥ విద్యుత్తు సప్లయి చట్టములోని నిబంధనలను రాష్ట్రీయ ప్రభుత్వములు అనులుపరచుటలో కావలసిన సహాయమును ఇండియా ప్రభుత్వ మొసంగుటకు సిద్ధముగా నున్నది.

రాష్ట్ర స్వయంపాలక సంఘ పైని నేపథం తొలగింపగోరుచు మద్రాసు ప్రధాని పట్టకు రాయబారం పంపిన వారికి "కేంద్ర ప్రభుత్వంవారు యీ సంస్థపైని నిషేధం తొలగించినచో నేను కావనను" అని బదులు చెప్పిరి.



ఆంధ్ర, సీడెడ్, నైజాముకు డిస్ట్రిబ్యూటర్స్:
చమ్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, బెజవాడ — గుంతకల్ — సికింద్రాబాద్.